[illegible] 12 పేజీలు సంపుటి: 71 సంచిక: 1 విడిప్రతి రూ. 2.00 Phone: 327354 Regd No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

8 DIGIT Rs. 140/- 99/-
8 DIGIT Rs. 120/- 80/-
Rs. 186/- 99/-
ఒక సంవత్సరం గ్యారంటీతో
కంపెనీ డీలర్:
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
బాలాజీ వాచ్ కంపెనీ
కాపువీధి ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్: 332178, 324423

# ఎన్టీఆర్ బొమ్మ ఎంత పనిచేసింది?

నెల్లూరు ఎమ్మెల్యే టి. రమేష్‌రెడ్డి ఆలోచితంగా, ఆకతాయిగా చేసిన చిన్న ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ [illegible]

గుర్తింపు లభించిందే - ఎన్టీఆర్ అభిమాని అన్న అర్హత వల్ల! అందువల్ల తాను సభ్యత్వ పత్రంపై ఎన్టీఆర్ బొమ్మ లేదని నసిగితే, చంద్రబాబు తనను పిలిపించి, మాట్లాడు తారని; ఆ అవకాశంతో తాను తన రాజకీయ భవితవ్యం గురించి హామీ పొందవచ్చునని రమేష్‌రెడ్డి భావించాడు.

కాని కథ అడ్డం తిరిగింది. రమేష్‌రెడ్డి ప్రకటన చురుక్కు మన్పించడంతో వులిక్కి పడ్డారు చంద్రబాబు. తాను ఎన్టీఆర్‌ను నిర్లక్ష్యం చేస్తున్నానన్న అభిప్రాయం ప్రజలలో కల్గే రీతిలో వుండడంతో ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఏ కాంగ్రెస్ వాదులో, లక్ష్మీ పార్వతో ఆ విమర్శ చేస్తే రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతున్నారని అర్థం చెప్పి తప్పించుకోవచ్చు; కాని తన స్వంత పార్టీ ఎమ్మెల్యే, అందులోనూ ఎన్టీఆర్ వీరాభిమాని ఆ ప్రకటన చేయడంతో జనం తన చిత్తశుద్ధిని శంకిస్తారని సందేహిస్తున్నారాయన. అందువల్లనే పార్టీ తరఫున అధికారికంగా వివరణ ఇప్పించాడు. 1996లోనూ ఎన్టీఆర్ బొమ్మ వేయలేదని; పార్టీ అధ్యక్షుడి బొమ్మ మాత్రమే పుస్తకాలలో వేయడం సాంప్రదాయమని సంజాయిషీ ఇచ్చుకున్నారు.

కాని అప్పటికే జరగవలసిన డామేజి జరిగిపోయింది. ముఖ్యమంత్రిపైన, పార్టీ వ్యవహారాలపైన అసంతృప్తితో వుండే వారందరూ దీన్నొక అవకాశంగా తీసుకొని మాట్లాడడం మొదలు పెట్టారు. తూర్పు గోదావరివంటి జిల్లాలలో కొందరు కార్యకర్తలు - "అవును, ఎన్టీఆర్ బొమ్మ లేకపోవడం అన్యాయం" అని పత్రికా ప్రకటనలు చేశారు. అధిష్టానాన్ని ప్రశ్నిస్తూ, తప్పుపడుతూ పత్రికా ప్రకటనలు చేసే సాహసం కార్యకర్తలకు కల్గడం ప్రమాదకరం. అది విపరీతాలకు దారితీస్తుంది.

జనచైతన్య యాత్రల వైఫల్యం సమయంలోనే - పార్టీపైన చంద్రబాబు పట్టు తప్పి పోతున్నదన్న ప్రచారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఎంత గట్టిగా హెచ్చరికలు జారీ చేసినా చాలా మంది ఎమ్మెల్యేలు చైతన్య యాత్రలు జరపలేదు. ఆ తర్వాత జరిగిన జిల్లా పార్టీ సమావేశాలలో వర్గాల వారీగా చీలిపోయి తన్నుకున్నారు గుంటూరు, ఖమ్మం వంటి జిల్లాలో పార్టీ పరువు పోయేట్లు ప్రవర్తించారు. ఈ వాతావరణంలో రమేష్‌రెడ్డి ప్రకటన చంద్రబాబుపై కష్టం కలిగిన వారందరికీ ఒక అవకాశంగా దొరికింది. దీనిపై రాష్ట్ర మంతటా చర్చ ప్రారంభమైంది. కేవలం ఎన్టీఆర్‌పై అనురక్తితో తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కార్యకర్తలందరూ దీన్ని ఒక వివాదాస్పద అంశంగా చిత్రించి, రచ్చకెక్కిస్తున్నారు.

[illegible]

## కలెక్టర్ల బదలీ అభాసుపాలు

జన్మభూమిలో ఎమ్మెల్యేల అవినీతిని అడ్డుకో చూపిన కలెక్టర్లందరినీ బదలీలు చేస్తున్నారన్న ప్రచారం ముమ్మరంగా జరుగుతుండడంతో ముఖ్యమంత్రి సంకటంలో పడిపోయాడు. చిత్తూరు, మహబూబ్‌నగర్, గుంటూరు తదితర జిల్లా కలెక్టర్లను ఇటీవల బదలీ చేశారు. ఆ బదలీలకు కారణం ఎమ్మెల్యేల ఒత్తిడి అని; ఎమ్మెల్యేలు అట్లా వత్తిడి చేయడానికి కారణం ఆయా కలెక్టర్లు జన్మభూమి బిల్లుల మంజూరులో ఎమ్మెల్యేల మాటవినక పోవడమేనని విస్తృత ప్రచారం జరుగుతున్నది. జనం నోళ్లలో నానే విషయమై పోయిందది. జన్మభూమి పథకం జనం సంక్షేమం కోసం తలపెట్టినదని; అందులో అవినీతి, అక్రమాలకు తావివ్వనని చంద్రబాబు చేసే ప్రకటనలకు -వాస్తవంలో జరుగుతున్న దానికి చాలా తేడా వుంది. ప్రతి జిల్లాలోనూ తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని తమ ఆర్జనకు దగ్గరిదారిగా మార్చుకున్నారు. వంద రూపాయల పనికి వెయ్యి రూపాయల ఎస్టిమేషన్ వేయించి, బిల్లులు డ్రా చేసుకొంటున్నారు. తమ అనుచరులకు కాంట్రాక్టులు పంచి పెడ్తున్నారు. ఈ దోపిడీని సహించలేని కలెక్టర్లు, ఏడబ్ల్యుడి ఇంజనీర్లు, ఇతర అధికారులను నతాయించి, వేధించి, బదలీలు

తరువ 7వ పేజీలో

## కాంగ్రెస్ చేతిలో కరెంట్ అస్త్రం!

కరెంట్ ఛార్జీలు పెంచుతూ తెలుగు దేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌వాదులు ప్రజల వద్దకు వెళ్లడానికి ఒక మంచి అవకాశంగా వుపకరిస్తుంది. ఏ నెపం పెట్టి చంద్రబాబును తిట్టాలా అని అత్రుతగా ఎదురు చూస్తుండిన కాంగ్రెస్ వాదులకు ఇది అనుకోకుండా చేతికంది వచ్చిన కరెంటాస్త్రం క్రింద లెక్క. ఎన్నికల సంవత్సరంలో ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజలను నేరుగా ప్రభావితం చేసే ఇటువంటి కఠిన నిర్ణయం తీసుకోదు. కాని చంద్రబాబు అందుకు సాహసించాడు. తానెందుకు ఆ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందీ ప్రజలకు నచ్చ చెప్పుకోగలనన్నది ఆయన ధైర్యం. మద్య నిషేధం రద్దు చేసినా నన్ను జనం తప్పు పట్టలేదు - కరెంట్ ఛార్జీల దెంత అంటున్నారాయన.

అయితే కాంగ్రెస్ వాదులు మాత్రం ఈ విషయాన్నంత తేలిగ్గా తీసుకోవడం లేదు. అసలే చంద్రబాబు అపసవ్య విధానాలతో విసిగిపోయి వున్న జనం దీన్ని

తరువ 7వ పేజీలో

WE WISH
THE NEW YEAR
BRINGS YOU...
ET&T
ENJOYMENT...
TECHNOLOGY...
& ......
TREASURES...
ADVANTECH
BESIDE RTC, NELLORE
330 901. 332 096

Walls

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా సంస్థ ప్రారంభించి ఎనిమిది వసంతాలు పూర్తిచేసుకొని తొమ్మిదవ వసంతంలోనికి అడుగిడుతున్న శుభ సందర్భంలో ఇన్నేళ్లూ మాకు సహాయ సహకారాలందించిన ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఇదే సహకారం ఇకముందు కూడా మీరు అందించాలని ఆకాంక్షిస్తూ...

... సి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

Kwality Walls
KSK Agencies
No. 11 & 12, Siva Sai COmplex,
Pogathota, Nellore, Ph: 330299

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు

KONA
Auto Sales Corporation
Shop No. 7, 8, CSC Complex, Near VR College, Trunk Road, Nellore - 524 003, Ph: (0861) 324572, 331432 (R)
Dealers for all types of Two Wheeler Genuine Spare Parts



# శుభాకాంక్షలు

జనం కోసం తపించి
జనంతోనే గమించి
జనం సమక్షంలోనే
గతించి పోయిన
**శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు**
దివి నుంచి ప్రసరించే ఆశీస్సుల ఫలంగా...


జన జీవితంలో నూత్న వసంతం
కాంగ్రెస్ గమనంలో వినూత్న వికాశం

ఈ కొత్త సంవత్సరం
అందిస్తుందని నా ఆశ!

అందరికీ మంచి జరగాలని
ఆకాంక్షిస్తూ...

ఒంగోలు, నెల్లూరు జిల్లాల ప్రజానీకానికి
నూత్న సంవత్సర శుభకామనలతో...

మీ
**మాగుంట శ్రీనివాసులురెడ్డి**
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press; Offset Printing at Aruna Graphics, Nellore